
# ప్రేమకు ప్రశ్నలు

## కె.వి.యస్.శర్మ

అనగా అనగా ఒక పద్మ. ఆ అమ్మాయి యూనివర్శిటీలో చదువుకు విశాఖపట్నం వచ్చింది. అదే యేడు భాస్కరం కూడ కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు. భాస్కరానికి పద్మ క్లాసుమేటు. శాస్త్రిమో అన్నయ్య వరుసాను.

ఈ శాస్త్రికి ఒక అలవాటు ఉంది. అది రోజూ గర్ల్సు హాస్టలు మీదుగా బీచికి వెళ్లడం. ఈ అలవాటు తాలూకు వేళ్లు గతంలో ఐదు సంవత్సరాలు కంటే లోతుగా ఉన్నాయి. పూర్వకాలంలో రాజుగారో ఆయన బావమరిదో వస్తుంటే అప్పటి ఆడపిల్లలు గభగబా ఇంట్లోకి పారిపోయి తలుపులు వేసుకునే వారంటారే. అల్లాంటిదీ శాస్త్రి విషయంలో ఒకప్పుడు జరిగేది. ఒకప్పుడు అంటే అతని విద్యార్థి దశలో అన్నమాట. అతను వాళ్లింటి నుంచి బీచికి వచ్చే మార్గంలో ఉన్న ఆడపిల్లల్ని కన్న తల్లి దండ్రులు వారి సంతానం ఇతని కళ్ల



# ఇసుక తిన్నెలు


భయపెట్టే భేతాళ లోకం. ఆ దురదృష్టవంతుడు జేరగానే ప్రిన్సిపాల్ పిలుస్తుంది. ఆ కాలేజీ గౌరవ మర్యాదలకి పెట్టింది పేరని కుర్రతనపు చేష్టలు చేస్తే ఉద్యోగం తీసేస్తానని, అసలు ఆ ఉద్యోగం తను చాలా జాలికొద్ది ఇచ్చానని చెప్తుంది. అప్పటికే సగం బిక్కచచ్చి క్లాసుకు వెళ్తాడు. అందరి ఆడపిల్లల మధ్యా తనొక్కడు మగవాడు. చిన్నప్పుడు ఆడవాళ్లలో పెద్ద బావగారు అంటూ ఏడిపించటం గుర్తుకు వస్తుంది. దాంతో సిగ్గుపడి తడబడతాడు. అంతే క్లాసులో ఆడపిల్లలు తరతరాలుగా తమ జాతికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం చెయ్యటానికి సిద్ధపడుతారు. వెంకి ప్రశ్నలు వేస్తారు. ఎప్పుడో ఒక రోజు కోపం వచ్చి కేకలు వేస్తే ఒకొక్కళ్లు అయిదు "హేంకీలు" (జేబు రుమాళ్లు) తడిసేలాగా కన్నీరు కారుస్తారు. దాంతో క్షమాపణ చెప్పుకుంటాడు. మరి కొందరు ఇల్లా కళ్లలోకి కొంటెగా చూసి నవ్వేస్తారు. అతను తిరిగి అల్లాగే చేస్తే వెనక సీట్లలో కూర్చున్న నన్స్ ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేస్తారు. లేక అది గమనించనట్టు పాఠం చెప్పుకుపోతుంటే లోకువకట్టి "మేష్టరుగారు మీకింక షొక్కాలు లేవా ఇదే వేసుకు వస్తారు ?" అని అడుగుతారు బోర్డువేపు తిరిగి ఉన్నప్పుడు. ఒకరిద్దర్ని గుర్తించి ప్రిన్సిపాల్‌కి రిపోర్టు చేసినా వాళ్లు ఏ అభిమాన విద్యార్థినులో అవుతారు. పైగా మగ మేష్టర్లు ఆ మాత్రం అదుపులో ఉండటం మంచిదే అంటుంది ఆవిడ అందుకని ఎవరినీ ముఖంలోకి చూడకుండా ఓర్పున్నవాళ్లు ఆ ఉద్యోగం చేసి అది అయిపోగానే మానేసి పోతూ ఉంటారు. పద్మ కిదంతా గుర్తుకు వచ్చి శాస్త్రి కళ్లల్లోకి తీక్షణంగా చూస్తూ పక్కనున్న స్నేహితురాలితో అతని బట్టల గురించి జుట్టు గురించి వ్యాఖ్యానించటం మొదలుపెట్టింది. అయితే శాస్త్రి స్థిమితంగా ఆమె కళ్లల్లోకి చూస్తూ కూర్చున్నాడు. దారిన పోయేవాళ్లు వీళ్లిద్దరికేసి చూసి నవ్వుకుంటూ పోయారు. దాంతో ఇది ఆడపిల్లల కాలేజీ కాదని జీవితం అని గుర్తుకు వచ్చి సిగ్గుపడి లేచి త్వరగా వెళ్లి పోయింది. కాని మర్నాడు శాస్త్రిని స్టాన్ క్లబ్‌లో చూసి "ఇతను ! మేష్టరా !" అంటూ ఆశ్చర్య పోయింది. "అయినా నేను భాస్కరం వాళ్ల స్థలంలో కూర్చుంటే భాస్కరానికి లేని బాధ ఇతని కెందుకు !" అని ప్రశ్నించుకుంది.

జవాబు దొరకక గర్ల్స్ హాస్టలులో చాలా కాలంగా ఉంటున్న పిన్నిగారి దగ్గరికి వెళ్లి "చూడండీ మన గర్ల్స్ హాస్టలు ముందు నుంచీ వెళ్తే అక్కడ ఎత్తుగా కన్పించే ఇసుక దిబ్బమీద మా క్లాసుమేటు భాస్కరం అతని స్నేహితులు కూర్చుంటారండీ. నేనేమో వాళ్లని ఏడిపిద్దామని అక్కడ కూర్చున్నాను మొన్న. ఆ రోజు నన్ను ఎవరూ ఏమీ అనలేదు. నిన్న మాత్రం వాళ్లలోనే ఒకతను పొడుగ్గా ఉండే అతను వచ్చి నా పక్కనే కూర్చున్నాడు. అతను స్టాఫ్ మెంబరు కూడాను. స్టాఫ్ మెంబర్లే రౌడీల్లాగా ప్రవర్తిస్తే ఎల్లాగండీ !" అని వాపోయింది...

అప్పుడు పిన్నిగారు పద్మను దగ్గరకు తీసుకుని లాలించి "అల్లా అనకమ్మా ! చిన్న పిల్లవి నీకు తెలియదు. ఆయన పేరు శాస్త్రి. నేను ఈ పంజరంలోకి వచ్చిన కొద్ది సంవత్సరాల తరువాత నుంచీ ఎప్పుడూ ఆయన అక్కడే కూర్చుంటున్నాడు. పోతే మీ భాస్కరం, అతని స్నేహితులు కొద్ది నెలలుగా అతనితోపాటే కూర్చుంటున్నారేమో ! అది శాస్త్రి స్థలమే కాని భాస్కరం వాళ్లది కాదు. శాస్త్రిగారు ఏమన్నా సహించవచ్చు కాని ఆయన స్థలంలో ఇతర్లు కూర్చుంటే ఒప్పుకోడు.

"ఒకసారి ఉమా సుందరనే అమ్మాయి జూనియర్ని "ఎక్కడికి వెళ్తున్నా"రని అడిగింది. వాళ్లు బీచికి అంటే ఉమాసుందరి "మన వీధికి ఎదురుగా ఉన్న సింహాసనం మీద మాత్రం కూర్చోకండి. అది శాస్త్రిది అక్కడ కూర్చుంటే అతనితో పేచీ


## దాని ఆనందమైన భవిష్యత్తుకు




ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుయొక్క రెక్కరింగ్
డిపాసిట్ పథకం నిల్వ తప్పక తోడ్పడును...

కనీసం రూ. 5/- నుండి అదనంగా దాని గుణములలో
రూ. 500/- వరకు డిపాసిట్లు పుచ్చు కొనబడును

ప్రతినెలా డిపాసిట్ చేయబడు మొత్తమైన

| | రూ. 5/- | రూ. 10/- | రూ. 50/- | రూ. 100/- | రూ. 500/- |
|---|---|---|---|---|---|
| క్రింద కనపరచినట్లు పెరుగును: | | | | | |
| 12-నెలలలో | రూ. 61.00 | రూ. 122 | రూ. 610 | రూ. 1,220 | రూ. 6,100 |
| 24 నెలలలో | ,, 124.50 | ,, 249 | ,, 1,245 | ,, 2,490 | ,, 12,450 |
| 36 నెలలలో | ,, 192.00 | ,, 384 | ,, 1,920 | ,, 3,840 | ,, 19,200 |
| 48 నెలలలో | ,, 262.00 | ,, 524 | ,, 2,620 | ,, 5,240 | ,, 26,200 |

పూర్తి వివరములు బ్యాంకు యొక్క ఏ శాఖ
కార్యాలయములోనూ దొరకును

### ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయము: 151, మౌంట్ రోడ్, మద్రాస్-2

ఎమ్. సిటి. ముత్తయ్యా — చేర్మన్
కె. ఎం. సంజప్ప — జనరల్ మేనేజర్

IOB-16-9A

తన్నేదు. అతనంటే ఈ హాస్టల్లో అమ్మాయి లంతా భయపడుతారు. కాని అతని జోలికి మనం పోకపోతే మన జోలికి ఎప్పుడూ రాడు. . . అని చెప్పింది నేను వింటూ ఉండగా. అల్లాంటి మాటలు నాకు ప్రతీ యేడూ వినపడేవి. అంటే శాస్త్రిగారు అక్కడ కూర్చుంటారన్న విషయం ఈ పంజరం లోని ఆడపిల్లలకు తరతరాలుగా తెలియజేయ బడే విషయం. పాపం కిందటేడు ఆయన వూళ్లో లేడు. అందుకని మీకు ఎవరూ చెప్పలేదు. బాధ పడకు'' అని ఓదార్చింది.

కొంత కాలం గడిచాక ముదసర లోయకి పిక్నిక్ వెళ్లినప్పుడు ఒంటరిగా చెరువు గట్టున్న కూర్చున్న భాస్కరం దగ్గరకువెళ్లి పక్కన కూర్చుంది పద్మ. కొన్ని నెలలుగా వాళ్ల పరిచయం వృద్ధి పొంది చనువు ఏర్పడింది. ఎదురుగా పెద్ద జలాశయం, ఎడమ ప్రక్క పెద్ద ఎత్తైన కొండ. ఆ స్థలం ప్రేమికులు బోల్డు ఫీలవుతూ చూసుకోడానికి చాలా బాగుంది. పద్మ ''ఏమండీ'' అంది.

భాస్కరం ''ఊ'' అన్నాడు.

''ఇదీ మీ స్థలమేనా . ఇక్కడ కూర్చోవాలంటే మీ అంగీకారం ముందరగా పొందాలా'' అని అడిగింది కొంటెగా.

''అబ్బే ! అల్లా అంటారే ! కూర్చోండి మధ్య నా పర్మిషన్ ఎందుకు ?'' అన్నాడు.

''మరి పూర్వం ఒకసారి బీచిలో మీ అనుమతి పొంద లేదనేగా శాస్త్రిగారు అల్లా ప్రవర్తించారు'' అంది.

''శాస్త్రి విషయం వేరు. అతను పర్మిషన్ తీసుకోలేదని కాదు, అతనికి ఆ చోటుకి విడదీయ రాని బంధం ఉంది. అది ఒక పెద్ద విషాద గాథ'' అని భాస్కరం సిగరెట్టు ముట్టించకుండా ఏ కథ

# ఇసుక తిన్నెలు


కూడా కథ మొదలు పెట్టడన్న విషయం గుర్తుకొచ్చి జేబులో వెతుక్కున్నాడు సిగరెట్టు కోసం. అన్ని జేబులూ వెతుక్కున్నాక కాని తను సిగరెట్లు కాల్చడన్న విషయం గుర్తుకు రాలేదు.

''ఏమండీ పర్సు పోయిందా ?'' అని అడిగింది పద్మ అదిరిపడి ''అబ్బే లేదండీ, శాస్త్రి కథ చెప్తుంటే మీకు కన్నీళ్లు వస్తాయేమో తుడవ టానికి జేబురుమాలు సిద్ధంగా ఉంచుకుందామని వెతికాను. ఇంట్లో మర్చి పోయినట్టు ఉన్నాను'' అన్నాడు భాస్కరం.

''తప్పకపోతే ఏం చేస్తాం. నేనే ఏ చీర కొంగు తోనో తుడుచుకుంటాను లెండి. కథ మొదలు పెట్టండి'' అంది.

అతను సర్దుకుని కూర్చుని గొంతు సరి జేసు కుని మొదలు పెట్టాడు: మొన్న శాస్త్రిని ఈ విషయమే ఎందుకు నీ కాస్థలం అంటే అంత ప్రాణం ? అని అడిగాను. అతను చెప్పిన దాంట్లో నేను అర్థం చేసుకున్నదిది

శాస్త్రి చిన్నప్పటి నుంచి బీచి అంటే ఒక విధ మైన ఆత్మీయత పెంచుకున్నాడు. మరీ చిన్నప్పుడు బీచిలో సొరంగాలు తవ్వటం కొంచెం పెద్దయ్యాక బీచిరోడ్డు మీద రావణాసురిడి మీసాలు వదిలి వాటివెంట పరిగెత్తడం, అతనికి వచ్చిన ఆటలు. సముద్రంలో కాళ్లు కడుక్కోటం, కెరటా ల్లోకి బంతి విసిరి ఎదురు వెళ్లి తెచ్చుకోడం, గవ్వలు ఏరుకోటం అనే దశలు వయసుకు తగ్గట్టుగా మార్చుకుంటూ వచ్చాడు. కాలేజీలో చేరిన కొన్నాళ్లకు అతను బీచికి వచ్చిన అందమైన ఆడ పిల్లల్ని దూరం నుంచీ చూసి ఆనందించడం అప్పటి




తన వయస్సుకు సరియైన కాలక్షేపం అని నిర్ణ యించుకోటం జరిగింది.

నిర్ణయించుకున్నాక ఆగేరకం కాదు కనుక అన్నింటిలోనూ చాలా స్ట్రాటజిక్‌గా ఉంటుందని ఇప్పుడు మేము కూర్చునేదానికి ఎదురుగా ఎత్తుగా పూర్వం ఉండి ఇప్పుడు లేని ఇసుకతిన్నె మీద జండా పాతాడు. నాది అన్నాడు. అందరూ అతని అధికారాన్ని గుర్తించారు.దాని జోలికి పోయేవారు కాదు. అతనా ఉన్నత సింహాసనాన్ని అధిష్టించి సముద్ర తీరా నికి వచ్చే వాళ్లని సవిలాసంగా చూస్తూ ఉండేవాడు. గర్ల్స్ హాస్టలు నుండీ సముద్రతీరానికి లంబం గీస్తే అది సరిగ్గా ఇప్పుడు మేము కూర్చునే స్థలా నికి పూర్వం శాస్త్రి కూర్చుంటూ ఉండే స్థలానికి మధ్యగా పోతుంది. లంబ మార్గం అన్నింటికి కంటే తక్కువ దూరం కనుక ఆడపిల్లలు వచ్చి ఆ రెండు ఉన్నత శిఖరాలకి మధ్య కూర్చునే వారు. విశాఖ పట్నం నౌకాశ్రయంలో ఓడలున్నంత భద్రంగా అక్కడ విద్యార్థినులు ఉండేవారు. ఆ రెండు ఇసుక దిబ్బలు ఆ స్థలాన్ని మిగిలిన బీచి నుండీ వేరు చేసేవి. అందుకని అక్కడ నిర్మలంగా ఉండేది. అందుకనే శాస్త్రి ఆ స్థలం ఎన్నిక చేసుకున్నాడు.

అతను ఇంజనీరింగు చివరి ఏడాదిలో ఉండగా ఆ వూరికి, ఆ హాస్టలుకి ఓ కొత్త అమ్మాయి వచ్చింది. ఆ అమ్మాయి ఆ యేడాది హాస్టల్లో జేరిన వాళ్లందరిలోకీ చిన్నది. పైగా సముద్రాన్ని అంతకు పూర్వం వాళ్లుండే వూళ్లో ఎప్పుడూ చూడలేదు. అందుచేత రోజూ బీచికి వచ్చేది. వచ్చి రోజూ ఒక అణా వేరుశనగకాయలు కొనుక్కొని, అవి తాపీగా తిని మళ్లీ హాస్టలుకు వెళ్లేది. శాస్త్రికి మొదట్లో ఆ అమ్మాయిని చూస్తుంటే ఏదో చిన్న పిల్లని చూస్తున్నట్టు ఉండేది. ఆ అమ్మాయి తనకు కూడా కాసిని వేరుశనగ కాయలు పెట్టరాదా అని ఉండేది. కాని త్వరలోనే అది ప్రేమలక్షణం అని గుర్తించాడు. అయితే ఆ అమ్మాయి ఎవరో ఏమో పెళ్లయిందేమో ! పెళ్లయితే ప్రేమించకూడదని కదా ! అందుచేత ఒక రోజు ఆ అమ్మాయి చుట్టూ ప్రదక్షిణ చేసి ఆమె మెళ్లో మంగళసూత్రాలు లేవు కనుక పెళ్లి ఉండదన్న నిర్ధారణకి వచ్చి ప్రేమిం చటం మొదలు పెట్టాడు. కాని పాపం శాస్త్రి ఇన్ని తికమకలు పడుతున్న విషయం ఆ అమ్మాయికి తెలియదు. అందుకని ఆ అమ్మాయి అమాయ కంగా రోజూ బీచికి వస్తూనే ఉండేది. ఆమె తనను గమనించి ఉండకపోదని తను రోజూ ఆమెకేసి చూసే విధానం బట్టి తను ఆమెను ప్రేమిస్తున్నట్టు తెలిసే ఉంటుందని, అల్లా తెలిసి బీచికి ఇంకా వస్తోంది కనుక అక్కడే కూర్చుంటోంది కనుక తనంటే ఆమెకు మనస్సులో ఇష్టం ఉండి ఉంటుందని తన ప్రేమను ఆదరిస్తుందని నమ్మాడు శాస్త్రి.

అందుచేత ఒక రోజు ధైర్యంచేసి ఆమె వద్దకు వెళ్లి ''మీ పేరేమిటో తెలుసుకోవచ్చా ?'' అని నెమ్మదిగా, మంచిగా పెద్దమనిషిలాగా అడిగాడు. 'ఏమంటుందో' అని పరీక్షలో ముందరి విద్యార్థి కాబి గోకి జవాబు కోసం కాచుకుని కూర్చున్న విద్యార్థిలా ఆత్రంగా ఉన్నాడు.

ఆ అమ్మాయి వేరుశనగ కాయలు తినడం ఆపి తలెత్తి చూసి బెదిరిపోయి ''ఏమిటి ? ఏ...... ఎందుకు !'' అని అడిగింది.

"మీ పేరు. ఉత్తిసే" అని జవాబు ఇచ్చాడు. దాంతో ఆమె మరింత భయపడి తొట్రుపడి లేచి వెనక్కి చూడకుండా జవాబు చెప్పకుండా హాస్టలుకు పారిపోయింది. అది శాస్త్రికి చాలా బాధ కలిగించింది. తనేమన్నా రాక్షసా ఎందుకంత ఆమె భయపడాలి అనుకున్నాడు జుట్టు పీక్కున్నాడు.

ఒక యేడాదిపాటు ఆ అమ్మాయి శాస్త్రిని తప్పించుకు తిరిగింది. దాంతో శాస్త్రి మరింత బాధ పడ్డాడు. అప్పుడే కొంచెం వేదాంతి లాగా తయారయ్యాడు. ఇంట్లో వాళ్లు గాలివార్పు కలిగితే ఈ పిచ్చి వాలకము తగ్గుతుందేమో అని అతన్ని పై చదువుకు ఖరగ్‌పూర్ పొమ్మన్నారు. అతను పెట్టా బేడా సర్దుకుని రేపో మాపో రైలెక్కబోతున్నాడనగా రోడ్డు మీద ఒంటరిగా ఆ అమ్మాయి కనిపించింది.

"నన్నర్థం చేసుకోండి. నేను మిమ్మల్ని ప్రేమించాను. అంతే నేను చేసిన నేరం. రాక్షసుణ్ణి బూచినీ కాను. నా మాట నమ్మండి ప్లీజ్. ఇవి చేతులు కావు కాళ్లు" అందామని ఆమె దగ్గరకు వెళ్లి మాట తబ్బిబ్బు అయి చెప్పదలుచుకుంది మర్చిపోయి "ఇవి చేతులు కావు కాళ్లు" అన్నాడు.


"ఓవోమాల్ట్ నా నృత్యానికి ధోహద మిస్తోంది"
అని అంటోంది పద్మిని




"భరత నాట్యంలో తాళానికి అనుగుణంగా వేసే అడుగులు, హృదయాన్ని కవ్వించే అభినయమూ, చురుకైన కదలిక - ఇవన్నీ మిమ్మలను ఉల్లాసపరచి ఆనందంతో ఉవ్విళ్లూరిస్తాయి.

అయితే, ప్రతి నృత్య ప్రదర్శనానికి అంతకుముందు చెసే సాధనకి ఎంత సత్తువ అవసరమో మీకు తెలుసా ? సరిక్రొత్తది, పుష్టికరమైనది అయిన గ్రానులర్ ఓవోమాల్ట్ త్రాగనిదే నేను నా కార్యక్రమ భారాన్ని సక్రమంగా నిర్వహించలేను. ఓవోమాల్ట్ సత్తువను ఆరోగ్యాన్ని ప్రసాదించే కోకో, విటమిన్లు, బార్లీమాల్ట్ మరియు శుభ్రమైన పాలతో తయారై కమ్మని సువాసనతో, పోషక పదార్థాలతో సులభంగా జీర్ణమవుతుంది ..పగలంతా పడ్డ కష్టాన్ని పోగొట్టి గాఢనిద్ర కలిగించడంలోకూడా తోడ్పడుతుంది"

సరిక్రొత్త పుష్టికరమైన గ్రానులర్
ఓవోమాల్ట్
సాటిలేని ఆహారపానీయం.




ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్
ప్రైవేట్ లిమిటెడ్
67, గొడౌన్ వీధి, మద్రాస్-1.
తణుకు రోడ్, తాడేపల్లిగూడెం,
ఆంధ్ర ప్రదేశ్.

ఇతని వాలకం చూస్తుంటే నిజంగా చేతులు పట్టుకునేటట్టున్నాడు నడి రోడ్డులో అని ముఖంలో మరింత భయం చూపించి ఆమె గబగబా నడిచి శాస్త్రి ఏమీ చెప్పబోతున్నది పూర్తిగా వినిపించుకోకుండా వెళ్ళి పోయింది.

అతను ఖరగ్‌పూరు నుండి తిరిగి వచ్చే సరికి ఆమె అక్కడ లేదు. కాని అతనికి ఆమె పట్ల ఉన్న ప్రేమ మాత్రం ఇంకా అతని హృదయంలో భద్రంగా అక్కడే ఉన్నది. రోజూ ఆమె తనకి పరిచయమైన ఆ స్థలంలో కూర్చుని ఆమెను గురించి తలుచుకుంటూ పరధ్యాన్నంగా ఉంటాడు పాపం! ఎప్పటికైనా ఆమెను కలుసుకుంటే కనీసం క్షమాపణ అయినా చెప్పుకోవాలని అతని కోరిక. అందుకే జీవిస్తున్నాడు.అదీ శాస్త్రి విషాదగాథ: అని ముగించాడు భాస్కరం. మెల్లగా బావుండదని కళ్ళు వత్తుకుని పద్మ "అతనిలో ఇన్ని అగ్ని పర్వతాలు ఉన్నాయని నాకు తెలియదు. అందుకని అపార్థం చేసుకున్నాను. నేను అపార్థం చేసుకున్నందుకు చాలా బాధపడు

# ఇసుక తిన్నెలు

తున్నాను. నా తరఫున ఆయనకు నా క్షమాపణలు చెప్పండి" అంది.

ఆ సెలవల్లో ఇంటికి వెళ్ళిన పద్మని వాళ్ళక్క కమల "ఏమిటే యూనివర్సిటీ కబుర్లు. 'బీచీ' అది నేను చదువుకునే రోజుల్లోలాగానే ఉందా" అంటూ ఆత్రంగా ప్రశ్నించింది. ఆమె చదువు అయిపోయి ఒక యేడాదిగా ఉట్టినే ఇంట్లో కూర్చుంటోంది. పద్మ తన స్నేహితుల గురించి చెప్పి భాస్కరం అనే అబ్బాయి ఎంత మంచివాడో చెప్పి శాస్త్రి గురించి చెప్పింది. శాస్త్రి కథంతా చెప్పింది. పైగా ఊరుకోక "పైకి మాత్రం పచ్చి రౌడీలాగా ఉంటాడు మనస్సు మాత్రం చాలా మెత్తన" అంది.


కమల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి "నిజంగా ఏమిటి శాస్త్రి నన్నింత గాఢంగా ప్రేమిస్తున్నాడా? అందరూ అతను అల్లరివాడంటే నిజంగా అనుకుని ఎంత భయపడి అతన్ని ఎంత బాధపెట్టాను. నా పాపానికి నిష్కృతి లేదు. నిష్కృతి లేదు." అంటూ ఊర్కే ఇదై పోయింది కమల.

"అయితే ఆ కథలో అమ్మాయి నువ్వా అక్కా" అంది ఆశ్చర్యపోయి పద్మ.

"అవును నేనే. ఆయన ఎంతో పెద్దమనిషి కనుక నా పేరు కూడా ఎవరికీ చెప్పలేదు. ఆయన హృదయం బంగాళాఖాతం అంత వైశాల్యం. అగాధం. నేను గుర్తించలేక పోయాను" అంటూ మళ్ళీ వాపోడం మొదలు పెట్టింది.

"ఇంకా పరిస్థితులు విషమించలేదు. నిన్నింకా అతను తన హృదయంలోంచి చెరిపివేయలేడు. ఆలస్యం చెయ్యక త్వరపడు" అని సలహా ఇచ్చింది పద్మ.

కథానాయకుడు ఇంజినీరని కట్నం లేకుండా కమల పెళ్ళి చెయ్యవచ్చునని కమల నాన్నగారు, కనీసం పెళ్ళైతే మన వాడు మళ్ళీ మనుష్యుల్లో పడతాడని శాస్త్రి నాన్నగారు అనుకోడం చేత ఆలస్యం లేకుండా వాళ్ళకి మూడు ముళ్ళూ పడ్డాయి. పెళ్ళిలో పద్మ భాస్కరం చుట్టూ, భాస్కరం పద్మ చుట్టూ తిరగటం చూసి వాళ్ళ పెద్ద వాళ్ళు కూడా




కాఫీ త్రాగే అసలైన ఆనందం
గింజలను "పరిపక్వంగా"
వేయించుటవల్లనే లభించుతుంది

పోల్సన్స్ యందు ప్రతిగింజయున్ను "పరిపక్వంగా" వేగునట్లు వేయించే నిమిత్తం మేము మిషన్లను పద్ధతులను కలిగియున్నాము. అత్యుత్తమ రుచి మరియు సువాసన కలిగించే నిమిత్తం. అవి వైజ్ఞానికంగా గుండ చేయబడుచున్నవి. ఈ సువాసన పోకుండా గాలి చొరని డబ్బాలలో సీలు చేయబడి మీ దుకాణదారువల్ల మీకు ఆ డబ్బాలు అమ్మబడుచున్నవి ప్రతిపర్యాయమూ మంచి కప్ కాఫీ ఆనందంగా త్రాగండి—పోల్సన్ కాఫీయే తయారు చేసుకోండి.

**పోల్సన్స్' కాఫీ**
**సంతృప్తికరంగా వేయించబడినది**

బహుమాన కూపన్‌లను కూడబెట్టండి. పోల్సన్ వెన్న, నెయ్యి పిండి మరియు టీ వాడకంలో ఇంట్లో వాడుకపడం కూడాను.

పోల్సన్ లిమిటెడ్—బొంబాయి • ఆనంద్ • పాట్నా.

PL 1155 A TEL EA

శుభం అనుకున్నారు.

గమనిక : విశాఖపట్నం బీచికి మునిసిపాలిటీ వాళ్ళు వాళ్ళ ఖర్చులు పోను మిగిలిన డబ్బుతో వేస్తున్న రోడ్డు ధర్మమా అని అసలు బీచే పోల్చుకో లేనంత ఇదిగా ఉంది. కనుక కొత్త విద్యార్థులు ఆ ఇసుక తిన్నెల కోసం వెతికితే నిరాశ పొందుతారు. అందుకని వారిని హెచ్చరించటమైనది.

సూచన : స్కాండల్ పాయింటుకి ఇంకా ఉత్తరాన ఇంకా బీచి అంత చెడిపోలేటు. కావాలంటే అక్కడ స్థలాలు వెదుక్కోండి. కాని అది చాలా దూరం కనుక అమ్మాయిలు రారు. అందుకని ముందరగా అమ్మాయిల్ని వెదుక్కుని కళ్ళల్లోకి బోల్డు సీలవుతూ చూసుకోడానికి స్థలాలు చూసుకోండి. ★


# చందన్ సన్‌డౌనర్

## సోఫా-బెడ్ కన్వర్టర్ యూనిట్


అధునాతన ఫర్నిచరులో ఇదొక అతి నూతన సాధనం. అసలు ఖర్చే లేకుండా మీ గృహానికి మరొక పడకగదిని సమకూరుస్తుంది— సన్‌డౌనర్ పగలు ఉపయోగకరమైన ఆకర్షణీయమైన సోఫా—ప్రొద్దువాలి రాత్రికాగానే, స్వర్గ తుల్యమైన, స్ప్రింగు కుషన్లుగల 3 అడుగుల వెడల్పయిన పడక. చందన్ సన్ డౌనర్ సోఫా-బెడ్ కన్వర్టర్ ప్రత్యేక సదుపాయాలు గమనించండి.

• మార్చదగిన భుజస్కంధములు—ఎంచుకొనుటకు 4 రిజిస్టర్డ్ పేటెంటు డిజైనులు. ఇది చందన్ ప్రత్యేకత. స్టైన్‌లెస్ స్టీలు, లేక ఎనామిల్డ్ స్టీల్ ట్యూబ్యులర్ ఫ్రేములలో దొరుకుతాయి • అత్యంత శ్రేష్ఠమైన స్ప్రింగుపరుపులు. సొంపునింపే కవరుముగింపు • దృఢమై ఇ.ఆర్. డబ్లియు. ఉక్కు గొట్టపుచట్రం—స్ప్రే పెయింట్ చేయబడి; పొయ్యి మీద కాచబడినది • సరఫరా నిమిత్తం మెత్తలను సులభంగా వేరుపరచవచ్చు • కాళ్ళ పాదమున్నిటికీ రబ్బరు తొడుగులు గలవు • ఇంక ధర అంటారా! రూ. **195** మాత్రమే. (భుజస్కంధములు అదనం) పన్నులన్నియు అదనం.

చందన్ మెటల్ ప్రోడెక్ట్స్ ప్రైవేట్ లి., బరోడా.



స్టైల్ 'N' | స్టైల్ 'T' | స్టైల్ 'U' | స్టైల్ 'W'




CMP. 1243 TEL EVEREST

అన్ని ముఖ్య కేంద్రములలో అధికారము పొందిన డీలర్లు గలరు.